ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

శనివారం 25-04-2026 పేజీలు 10





### ఆర్టీసీ కార్మికుల డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

5 లో



2 లో

### సౌండ్ స్టాండింగ్ మీట్



### ఫైన్ కాదు ప్రాణం ముఖ్యం

2 లో



7 లో

### అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే సతీమణి మనాలి: వెండి గద బహూకరణ



4 లో

### ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం నయ వంచన



3 లో

## కాంగ్రెస్ నాయకులారా..?

- మీ ఇళ్ల ముందు చెత్త కుప్పలు,
- కుళ్లిపోయిన కుక్కలను వదిలేస్తాం
- డంపింగ్ యార్డుతో వచ్చే దుర్గంధం ఎంత
- భయంకరంగా ఉంటుందో రుచి చూపిస్తాం
- డంపింగ్ యార్డు నిర్ణయాన్ని రద్దు చేయకపోతేౌమిమ్ముల్ని హుజూరాబాద్ లో తిరగనీయం
- అడుగడుగునా అడ్డుకుని తీరుతాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లను కలిసి ఫిర్యాదు చేస్తాం
- అతి త్వరలో గవర్నర్ ను కలుస్తాం
- అవసరమైన న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం
- బీజేపీ పోరాటాల్లో భాగస్వాములు కావాలి
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

# ఖబడ్దార్



రవిందర్ , కరీంనగర్ బ్యూరో, విజన్ ఆంధ్ర:

2 లో

### యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే

# భారతదేశం విశ్వ గురువుగా మారుతుంది

-మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

రాయికల్ ఏప్రిల్ 24,(విజన్ ఆంధ్ర):

పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది

6 లో





# కాంగ్రెస్ నేతలారా ఖబడ్డార్

**మొదటిపేజీ తరువాయి**

**కరీంనగర్ బ్యూరో, విజన్ఆంధ్ర:**
హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. “కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగుడుగునా అడ్డుకుంటాం. హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్ధమయ్యేలా చేస్తాం.”అని అల్టిమేటం జారీ చేశారు.హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “ప్రజా ఆందోళన” కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు. జాతీయ రహదారి పక్కన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం దుర్మార్గం. చుట్టుపక్కలనున్న గ్రామాల పరిస్థితి ఏమిటి? హుజూరాబాద్ మున్సిపాలిటీ శివారులో డంపింగ్ యార్డును పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా? అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించిన వెంటనే మొట్ట మొదట వ్యతిరేకించిన వ్యక్తిని నేను. హుజూరాబాద్ లో పొరపాటున యార్డు ఏర్పాటైతే ఇక్కడి యువతకు పిల్లను ఇచ్చే పరిస్థితి కూడా లేదు. అనేక రోగాలొస్తాయి. మంచి నీళ్లు కూడా కాలుష్యమవుతాయి. ఇక్కడి ప్రజలు నిద్ర కూడా పోలేని దుస్థితి ఉంది. అందుకే డంపింగ్ యార్డును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అందుకోసం బీజేపీ పక్షాన పోరాటాలను ఉధ్రుతం చేస్తాం. లాఠీలు, కేసులకు, జైలుకు వెళ్లడానికి కూడా వెనుకాడబోం. హుజూరాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మా ప్రాణాలను అడ్డుగా పెడతామని అని ప్రశ్నించారు.ఒకవైపు ప్రజా పోరాటాలతోపాటు మరోవైపు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. దీంతోపాటు మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ల ను సైతం ఆశ్రయిస్తాం. అతి త్వరలో రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తాం. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూరాబాద్ ప్రజల అరణ్య రోదన వినబడటం లేదా? ఆయనను అధికారులు తప్పుదోవ పట్టించారా? కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్, బీజేపీసహా అఖిలపక్ష పార్టీలు, ప్రజలు డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ నెల రోజులుగా ఉద్యమాలు చేస్తున్నా పట్టింపు లేదా? అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో బీజేపీ తడాఖా ఏమిటో చూపిస్తాం. కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగుడుగునా అడ్డుకుంటాం. కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవకపోతే హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్ధమయ్యేలా చేస్తాం. హుజూరాబాద్ ప్రజలకు నేను చేసే విజర్ఞప్తి ఒక్కటే. బీజేపీ చిత్తశుద్ధితో ఉద్యమిస్తుంది. మా పోరాటాల్లో చిత్తశుద్ధి, నిజాయితీ ఉంది. హుజూరాబాద్ ప్రజలు, సంఘాల నేతలంతా బీజేపీ చేసే పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు

# సాండ్ స్టాండింగ్ మీట్





**మొదటిపేజీ తరువాయి**

**-కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం..**
**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పలువురు అధికారులు..**

**కరీంనగర్ బ్యూరో, విజన్ఆంధ్ర:**
జిల్లాస్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధ్యక్షతన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం రెవెన్యూ రవాణా పోలీసు మైనింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా ఇసుక రీచ్ లను తరచూ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ఇసుక స్టాక్ యార్డులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇసుక సరఫరా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లారీల్లో ఇసుకను నింపాలనీ, అధికారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిరంతరం ప్రత్యేక నిఘా పెడుతున్నామని వెల్లడించారు. ఇసుక తరలిస్తున్న లారీలను చెక్ పోస్ట్ ల పోలీస్ శాఖ సిబ్బంది ప్రత్యేకంగా తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా అంశంలో 400 కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ఇసుక రీచ్ ల వద్ద టీజీఎండిసి అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, మైనింగ్ శాఖ ఏడి రాఘవరెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి టీజీఎండిసి పీవో శ్రీనివాస్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఫైన్ కాదు.. ప్రాణం ముఖ్యం

**మొదటిపేజీ తరువాయి**

**- హెల్మెట్ పెట్టుకోండి, క్షేమంగా వెళ్లండి**
**- నిత్యం తనిఖీలు.. సున్నితంగా సూచనలు**
**- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఎస్ఐ హెల్మెట్ క్యాంపెయిన్**



రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)
రామగుండంలో వాహనదారుల భద్రత కోసం ఎస్ఐ హరి శేఖర్ వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. నిత్యం హెల్మెట్ తనిఖీలు చేపడుతున్న ఆయన, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు ఫైన్ వేయకుండా చక్కటి సూచనలతో తిరిగి పంపిస్తున్నారు. “హెల్మెట్ ధరిస్తేనే బైక్ డ్రైవ్ చేయాలి, ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయి” అంటూ ప్రతి ఒక్కరికీ సున్నితంగా వివరిస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ప్రతిరోజూ ఈ తనిఖీలు నిర్వహిస్తూ ఇతర వాహనదారులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. శిక్ష కంటే జాగ్రత్త ముఖ్యమనే ఉద్దేశంతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. యువకులు సహా చాలామంది ఆయన మాటలకు ప్రభావితమై ఇప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలతో ప్రాణాలు పోతున్న నేపథ్యంలో ఈ అవగాహన చాలా అవసరమని ఎస్ఐ చెబుతున్నారు. ఫైన్ భయంతో కాకుండా బాధ్యతతో హెల్మెట్ పెట్టుకునే సంస్కృతి రావాలన్నదే తన లక్ష్యమని ఆయన తెలిపారు. పోలీసులు కఠినంగా కాకుండా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తే మార్పు సాధ్యమని ఈ ఘటన నిరూపిస్తోంది. ఎస్ఐ హరి శేఖర్ చేస్తున్న ఈ మంచి పనిని స్థానికులు, వాహనదారులు అభినందిస్తున్నారు. ఆయన చొరవతో రామగుండంలో హెల్మెట్ వినియోగం పెరిగింది. నిబంధనలు పాటించడం మన క్షేమం కోసమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలని పోలీసులు కోరుతున్నారు. ఇలాంటి సానుకూల దృక్పథం ఉన్న అధికారులు ఉంటే సమాజంలో ఖచ్చితంగా మార్పు వస్తుంది

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శనివారం, 25.04. 2026

## కొండగట్టులో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)



రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి, ఆంజనేయునికి పంచలోహ గదను కానుకగా సమర్పించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. దేశ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, రామగుండం నియోజకవర్గంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆమె ప్రార్థించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా బలపడాలని ఆంజనేయ స్వామిని వేడుకున్నారు. ఆ స్వామి అనుగ్రహంతో సమాజంలో ఐక్యత, శాంతి, అభివృద్ధి స్థిరపడాలని ఆకాంక్షించారు. భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 36 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

**హోంగార్డ్ షరీఫుద్దీన్‌కు పోలీస్ శాఖ సత్కారం**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 36 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న హోంగార్డ్ ఎం.డి. షరీఫుద్దీన్‌కు శుక్రవారం అదనపు డీసీపీ (అడ్మిన్) కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని సబ్ యూనిట్‌లో హోంగార్డ్ గా విధులు నిర్వహించిన షరీఫుద్దీన్ సేవలను కొనియాడుతూ అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖకు ఆయన అందించిన నిబద్ధతతో కూడిన సేవలను ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. 36 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు తోటి సిబ్బందికి ఆదర్శమని అధికారులు కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, ఆర్ఐ (అడ్మిన్) శేఖర్, ఆర్ఐ (ఎంటీఓ) మల్లేశం తదితరులు పాల్గొని షరీఫుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## వాసవి జయంతి అధికారిక గుర్తింపుపై హర్షం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్



వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల ఆర్యవైశ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కూర సంతోష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతికి అధికారిక గుర్తింపు రావడం ఎంతో గౌరవప్రదమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ఆర్యవైశ్యుల స్థానం మరింత బలపడిందని అన్నారు. అలాగే ఆర్యవైశ్యులు ఎప్పటిలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో సేవలు అందించడంతో పాటు యువత అభివృద్ధికి కూడా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారిని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థకు రైతులే వెన్నుముక

జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 24 (,విజన్ ఆంధ్ర )



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్ లను ప్రజాస్వామ్య ఎన్నికల పద్ధతిలో కాకుండా నామినేటెడ్ గా నియమించే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని ఖండిస్తూ జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో జగిత్యాల జిల్లా పీఏసీఎస్ చైర్మన్స్ మాట్లాడుతూ. ప్రజాక్షేత్రంలోనూ ప్రజలు, రైతులను సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఏసిఎస్ చైర్మన్లు రాజ్ సుమన్ రావు సాగర్ రావు మహిపాల్ రెడ్డి మధుసూదన్ రావు మాధవరావు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం నయ వంచన

**డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి కారణం కాంగ్రెస్సే**
**మృతుడి కుటుంబానికి 50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాల్సిందే**
**బీజేపీ నేత కందుల సంధ్యారాణి ఫైర్**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)



తెలంగాణ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని బీజేపీ నేత కందుల సంధ్యారాణి మండిపడ్డారు. గోదావరిఖని బస్ డిపో ముందు 3వ రోజు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఆమె ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల కష్టాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఆయనను చంపింది ఈ ప్రభుత్వమేనని ఆరోపించారు. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. భేషరతుగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఒప్పుకొని వారికి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే ఇప్పుడు మరింత దారుణమైన పరిస్థితి నెలకొందని సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సకాలంలో రాక, బకాయిలు చెల్లించక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆమె అన్నారు. కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని, వారి హక్కుల కోసం అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. డిపో గేటు వద్ద బైఠాయించిన కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రేవంత్ ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. కార్మికుల త్యాగాలతో నడిచే ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కన్నుల పండుగగా స్టాండర్డ్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలు

**అక్షరాల పూధోటలో పట్టాలు అందుకున్న పసి మొగ్గలు**

జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర )





జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్టాండర్డ్ క్రియేటివ్ స్కూల్ యొక్క 20వ వార్షికోత్సవ వేడుకలు ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గొడికె గంగాధర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో స్టాండర్డ్ స్కూల్ అభినందనీయం అన్నారు. విద్య అనేది మార్కుల వేట కాకుండదని సమాజం పట్ల బాధ్యత నైతిక విలువలు నేర్పే ఆయుధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు బహుమతులు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల అండగా నిలబడుతుందని వారి విజయాలు తల్లిదండ్రులకు పాఠశాలకు గర్వకారణమని పునరుద్ఘాటించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్యామ్ శశిధర్ న్యాయవాది సూర్యనారాయణ ప్రసాద్ మహమ్మద్ గౌరి హెడ్ మాస్టర్ సరళ ఉపాధ్యాయులు తల్లితండ్రులు పాల్గొన్నారు

## అధికారికంగా శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ వేడుకలు

**హర్షంవ్యక్తం చేసిన ఆర్యవైశ్యులు**

జగిత్యాల,ఏప్రిల్24,(విజన్ ఆంధ్ర )



జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల వైశ్య సంఘ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నివాసం వద్ద కలిసి వైశాఖ శుక్లపక్ష దశమి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం , ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 67 ద్వారా అధికారికంగా రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చిన చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రి మండలికి ఈ విషయంలో విశేష కృషి జరిపిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత గుప్త కి ఇందుకు సహకరించిన స్థానిక జగిత్యాల్ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కి మండల ఆర్యవైశ్య సంఘం సారంగాపూర్, బీర్పూర్ , సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో 102 ఆర్యవైశ్య గోత్ర స్తంభాలతో నిర్మిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ , ఆర్యవైశ్య ప్రముఖుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.

## ఉద్యమకారుల హక్కుల సాధనకై పోరాడుదాం

**గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు చిన్న చూపు.**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎక్కటి సంజీవరెడ్డి**



జమ్మికుంట, విజన్ ఆంధ్ర ఏప్రిల్ (24)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో ప్రముఖ పాత్ర వహించిన ఉద్యమకారులకు గత ప్రభుత్వం సముచిత స్థానం ఇవ్వకుండా మోసం చేసిందని, హక్కుల సాధనకై పోరాడుదామని జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి తెలంగాణ ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో ఉద్యమకారులు అనేకమైన వ్యయ ప్రాసలకు ఓర్చుకొని తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పనిచేయడం జరిగిందని ఉద్యమ కాలంలో ఉద్యమకారులు ఆర్థికంగా శారీరకంగా మానసికంగా ఎంతో కృంగిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడానికి కారణం ఉద్యమ కారులే అనే విషయాన్ని గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. సర్పంచులు నాకిర్తరాజు, జక్కె కిరణ్ గౌడ్ , కందికట్ల మధుసూదన్ మూడేడ్ల కుమారస్వామి లక్ష్మీ రవీందర్ ,ఉప సర్పంచులు కొండల్ రెడ్డి , రాజు ,రజనీకాంత్, చేనేత సంఘం రాష్ట్రఅధ్యక్షులు సర్వేశం,కనబోయిన శ్రీనివాస్ మాజీ మార్కెట్ అధ్యక్షులు కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు, హుజురాబాద్ కన్వీనర్ ఆరే రమేష్ రెడ్డి ,జమ్మికుంట మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు మద్దూరు శంకరయ్య,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు రావుల రాజబాబు, వీణవంక మండల అధ్యక్షులు మేక వీరన్న,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం బహిర్గతం**

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.**



పెద్దపల్లి ఏప్రిల్-24(విజన్ ఆంధ్ర)

ఘోష్ కమిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై సాగిన తప్పుడు ప్రచారం బహిర్గతమైందని ఆయన అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు స్పష్టంగా కమిషన్ నివేదిక సహజ న్యాయ సూత్రాలు, ప్రాథమిక హక్కులు, అలాగే ఎంక్వైరీ యాక్ట్-1952కు విరుద్ధంగా ఉందని పేర్కొనడం ద్వారా కమిషన్ ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ తీర్పు ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష సాధింపుతోనే తప్పుడు ఆరోపణలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అపకీర్తి పరచాలని ప్రయత్నించారని విమర్శించారు. కోర్టు తీర్పుతో ఆ ఆరోపణలు అసత్యమని తేలిపోయిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచిందని, మూడు బ్యారేజీలు, అనేక రిజర్వాయర్లు, లిఫ్ట్ వ్యవస్థలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉందని వివరించారు.. ఒకవైపు “కూలేశ్వరం” అని విమర్శలు చేయడం, మరోవైపు అదే ప్రాజెక్టును పునరుద్ధరిస్తామని చెప్పడం ప్రభుత్వ వైఖరిలోని విరుద్ధతను చూపుతోందని విమర్శించారు.. హైకోర్టు తీర్పుతో సత్యం వెలుగులోకి వచ్చిందని, ఇకపై ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఠాకూర్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం రవీందర్ సుజాత, తానిపర్తి మోహన్ రావు, సందీప్ రావు, బైరెడ్డి రాంరెడ్డి, బోయిని రాజమల్లు,సుల్తానాబాద్ అధ్యక్షుడు గుణపతి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఫీల్డ్ స్థాయిలో పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ముత్తారం, ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండలంలో నిర్మిస్తున్న నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మండలంలో నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని,పనులను వేగవంతం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2, నాటికి కార్యాలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకుని పనులు గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే మండలంలో చేపట్టిన 28 పాఠశాల అభివృద్ధి పనులను వేసవి సెలవుల్లో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలల్లో పెయింటింగ్ సహా అన్ని పనులు సమయానికి పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ మధుసూదన్,ఏఈ పీఆర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం, ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర)

జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన పడిదెల బుచ్చారావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చారావు,కేడీసీసీ మాజీ డైరెక్టర్ రాంపల్లి గోపాలరావు గార్ల మామగారైన మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు పాల్గొని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అలాగే కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడి కొండాల్ రెడ్డి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు

## హనుమాన్ దీక్షాపరులకు ఉపసర్పంచ్ అన్న ప్రసాదం ఏర్పాటు..



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 24..

రామడుగు: మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోహనుమాన్ దీక్షాపరులకు ఉప సర్పంచ్ ఎండి హైదర్ కుల మతాలకు అతీతంగా అన్న ప్రసాదం ఏర్పాటు శుక్రవారం చేశారు మతం కంటే మానవత్వం గొప్పదని అన్ని మతాలు కోరుకునేవి శాంతి సమానత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలకపల్లి దేవమ్మ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లచ్చయ్య.మాజీ ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి. వార్డు సభ్యులు ఆకుల జగన్.అక్క రాజు గంగయ్య.జిల్లెల్ల సురేష్. మడుపు వేణు. చింతల తిరుపతి. పూదరి లత. భక్తులు బొల్లం రమేష్. అవుదుర్తి శ్రీకాంత్.జంగపల్లి అంజయ్య. వేముల నర్సయ్య. ఉడుత శ్రీనివాస్. మరియు అంగన్వాడీ టీచర్స్ ఆరోగ్య కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచ్ రవి సత్కారం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్

ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఫలితాల్లో ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన అతికం హారిక రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించింది. ఎంపీసీ విభాగంలో 995/1000 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్‌గా నిలిచి గ్రామానికి గర్వకారణమైంది. గీత కార్మిక కుటుంబానికి చెందిన హారిక కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె విజయంపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో విద్యార్థిని హారికను, ఆమె తల్లిదండ్రులను సర్పంచ్ నక్క దాసరి రవి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మొహమ్మద్ వాజీద్, ఏపీఓ ఆనంద్, గ్రామ సెక్రెటరీ, వార్డ్ సభ్యులు, వివోలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు

**విశారదన్ మహారాజ్ హౌస్ అరెస్ట్ పై ఆగ్రహం**



వేములవాడ ఆర్ సి ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)

ప్రజా రవాణా రథాలైన ఆర్టీసీని మరియు కార్మికుల జీవితాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శిస్తూ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఇంటి వద్ద ధర్మసమాజ్ పార్టీ నాయకుడు విశారదన్ మహారాజ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి హౌస్ అరెస్ట్ చేసినట్లు నాయకులు ఆరోపించారు. నిన్న ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె సందర్భంగా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొనేందుకు వెళ్లబోతున్న విశారదన్ మహారాజ్‌ను పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే బాగ్ లింగంపల్లి జేఏసీ కార్యాలయం చుట్టూ రాత్రి నుంచి భారీగా పోలీసు పహారా ఏర్పాటు చేసి, విశారదన్ మహారాజ్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లకుండా కూడా అడ్డుకున్నారని తెలిపారు. విశారదన్ మహారాజ్‌ను వెంటనే విడుదల చేసి నర్సంపేటకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షుడు అమర్ మహారాజ్‌తో పాటు డి.ఎస్.పి మరియు ఎంజీఎస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు

## ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ

**కేటగిరీల వారీగా బీమా ప్రయోజనాలు**

**సేవలను వినియోగించుకోవాలని సూచించిన చీఫ్ మేనేజర్**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)



రామగుండం ఏరియా-1 జియం లలిత్ కుమార్ ను ఎస్.బీ.ఐ ఉన్నతాధికారులు శుక్రవారం కలిసి, సింగరేణి ఉద్యోగుల సంక్షేమ నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ‘సాలరీ ప్యాకేజీ బీమా’ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జీతం ఆధారంగా సిల్వర్ నుండి రేడియం వరకు వివిధ కేట గిరీలుగా విభజించబడిన ఖాతాదారులకు బ్యాంక్ కల్పిస్తున్న అద్భుతమైన బీమా సౌకర్యాలను వివరించారు. ముఖ్యంగా, ప్రమాదవశాత్తు జరిగే మరణం లేదా వైకల్యానికి కోటి రూపాయల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఎటువంటి అదనపు ప్రీమియం లేకుండా 10 లక్షల రూపాయల సాధారణ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. అలాగే, ఎస్‌బీఐ ఏటీఎం కార్డు వాడే వారికి కేటగిరీని బట్టి అదనపు బీమాతో పాటు, ఉద్యోగి కుటుంబంలోని నలుగురు సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున మొత్తం 20 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయోజనాలను పొందేందుకు ఉద్యోగులందరూ తమ జీతాల ఖాతాలను ఎస్‌బీఐ ప్యాకేజీకి అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, సింగరేణి బ్రాంచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక...



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 24.

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మత్స్యపారిశ్రామిక రామక్రిష్ణకాలనీ గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార లి.సంఘం ఎన్నికలను సంబందిత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి సాజిద్ పేర్కొన్నారు. చైర్మన్ గా బోళ్ల శంకర్, ఉపాధ్యక్షులుగా రేగుల శ్రీనివాస్,కోశాధికారి గా దాసరి తిరుపతి,డైరెక్టర్లుగా కోతి రాజ్ కుమార్,పండుగ శ్రీనివాస్,గంగు రాయమల్లు,కోతి మల్లేశం,గోనెల పర్శరాములు,గోనెల ఎల్లయ్య లు ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు

## అంగన్వాడీ ఫోన్ల కొనుగోలులో భారీ కుంభకోణం

**బింగి వేణు**



మల్యాల, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర):

అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేసిన స్మార్ట్ ఫోన్ల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు ఆరోపించారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.?ప్రస్తుతం దేశమంతా 5జి నెట్‌వర్క్‌తో స్పీడ్‌గా దూసుకుపోతుంటే, ప్రభుత్వం మాత్రం అంగన్వాడీలకు పాత తరం 4జి ఫోన్లు ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. మార్కెట్‌లో కేవలం ?8,000 విలువ చేసే శామ్‌సంగ్ 4జి ఫోన్లను, ప్రభుత్వం ?14,000 చొప్పున కొనుగోలు చేయడం వెనుక ?54 కోట్ల కుంభకోణం దాగి ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 'మిషన్ సక్షం పోషన్ అభియాన్' కింద 60% నిధులు కేటాయిస్తే, వాటిని పక్కదారి పట్టించి నాసిరకం ఫోన్లు పంపిణీ చేశారని ధ్వజమెత్తారు.అంగన్వాడీ టీచర్లు బి ఎల్ ఓ లుగా ఇంటింటి సర్వేలు చేస్తూ ఎంతో కష్టపడుతున్నారని, ఈ పాత ఫోన్ల వల్ల డేటా అప్‌లోడ్ కాక, ఫోన్లు హ్యాంగ్ అవుతూ వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల్లో అత్యాధునిక 5జి ఫోన్లు ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం అవినీతి కోసమే పాత ఫోన్లు ఇచ్చారని ఆరోపించారు. ఈ టెండర్లపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, అంగన్వాడీలకు నాణ్యమైన 5జి ఫోన్లు అందించాలని బింగి వేణు డిమాండ్ చేశారు

## మంత్యానాయక్ తండాలో అక్షరాభ్యాసం



రాయికల్, (విజన్ ఆంధ్ర):

రాయికల్ మండలం మంత్యానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అన్నప్రసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం. తిరుపతి చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం నిర్వహించి వారికి విద్యాపై ఆసక్తిని పెంపొందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడ్డెలింగాపూర్ సర్పంచ్ మానస నాయకులు సాయిరాజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూర్యానాయక్, పంచాయతీ కార్యదర్శులు టీ. రాకేశ్, జి. సాయి, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, సిబ్బంది రమాదేవి, జల, ఆశా వర్కర్ సుమలత తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయానికి వేలం ద్వారా భారీ ఆదాయం

మల్యాల, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర):

కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి కి భక్తుల ద్వారా సమర్పించబడిన కొబ్బరికాయలు రూ42,00 రూపాయిలు,మాలల ద్వారా 5లక్షల 5వెయిలు ,బియ్యం కిలో కు 17 రూపాయిలు చొప్పున ,గంటలు కిలోకు 765 రూపాయిలు,ఎండు కూడకలు కిలోకి 130 చొప్పున,ఖాళీ నూనె డబ్బాలు ఒక్కోటికి21 రూపాయిలు వేలం ద్వారా సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.అంజనారెడ్డి ,ఏ ఈఓ హరిహర్నాథ్ ,సుపేరెండేంట్ సునీల్ ,ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ ,ఏసీ కార్యాలయం ఇన్స్పెక్టర్ రాజమౌళి ,చెక్కిళ్ళ అశోక్ ,రమేశ్వర్ రావు శ్రీనివాస్ పాల్గొన్నారు

## యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే

# భారతదేశం విశ్వ గురువుగా మారుతుంది

**-మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు**



రాయికల్ ఏప్రిల్ 24,(విజన్ ఆంధ్ర):

పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు.యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని,ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని,ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని,పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని,దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని,అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.జగన్నాథ్ పూర్-బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని,హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని,ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయంఉపాధి కోర్సులను అందిస్తున్నారని,యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని,చేతివృత్తులు,రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని,దండయాత్రల వల్ల నష్టపోయామని,ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని,చేతివృత్తులతో,శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతండబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు.పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్ గాబిరుదు ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు.స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ,తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు.శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి,పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు.ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని,సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఆర్గనైజర్లు రఘుపతి,విజయ,శ్రీకాంత్,శ్యామల,దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి సమాచారం నమోదు




- **మన అందరి ప్రథమ కర్తవ్యం..**
- **జనగణనలో ప్రజలంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి..**
- **జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 24..“

మన జనాభా గణన -- మన అభివృద్ధి” అనే నినాదంతో జనాభా గణన 2027కు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, జనాభా గణన దేశంలో అతిపెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమాచారం నమోదు చేసుకోవడం అందరి ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు.ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. జనాభా గణన తొలి దశ మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇండ్ల జాబితా,గణన చేపడతారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రజలు స్వీయ గణన (ౕావశ్రీట జుఅబఎవతీఖ్ఆశీఅ) చేయాలని సూచించారు. దీనికోసం (ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ) వెబ్‌సైట్‌ను సందర్శించి స్వీయ గణన ఐడి పొందాలని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు ఆ ఐడిని తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా గణన విజయవంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి రాం దత్తా రెడ్డి, జిల్లా సెన్సస్ అధికారి తిరుపతి పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శనివారం, 25.04. 2026

## లక్కారం క్రికెట్ టోర్నమెంట్‌కు క్రీడాకారులకు టీషర్ట్ల పంపిణీ



ముత్తారం,ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా క్రీడాకారులకు పెద్దపల్లి ఎంఎంఎస్ హాస్పిటల్ ఎండి మోయిన్ పాషా క్రికెటర్లకు టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు మక్కువ చూపడం అభినందనీయమని అన్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ ప్రిన్సిపల్ కేశవరెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ ఆర్టీసి సమ్మెకు జనసేన నాయకుల మద్దతు




జగిత్యాల ఆర్ సి (విజన్ ఆంధ్ర )

జనసేనపార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ఆర్టీసి సమ్మెకు మద్దతుగా జనసేనపార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్టీసి కార్మికులకు మద్దతు గా సంఘీభావం తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మొగిలిపాలెం రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులవి న్యాయమైన డిమాండ్స్ అని ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన హామీలే అమలు చేయమని కార్మికులు అడుగుతున్నారు ఉద్యోగులను వెంటనే ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియ ప్రారంభించాలని మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన 400కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడిచిన ఇంకా కాలయాపన చేస్తున్నారు ఇది ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని ఈ కారణంగానే నిన్న వరంగల్ లో ఆర్టీసీ కార్మికుడు పెట్రోల్ పోసుకుని మృతి చెందడని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని విమర్శించారు అలాగే వెంటనే మృతుని కుటుంబానికి 30లక్షల రూపాయలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు ప్రభుత్వం ఈ హామీలను నెరవేర్చే వరకు జనసేన పార్టీ తరపున పూర్తి మద్ధతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు తడగొండ నర్సింగ్ బాబు మరియు మల్యాల మండల నాయకులు దూడం శ్రీనాథ్ మొహమ్మద్ షబ్బీర్ కనకట్ల శ్రీనివాస్ కొలకాని వెంకటేష్ మారంపెల్లి రాజు మ్యాదరి లవన్ బావు రాజు జక్కని అఖిల్ మరియు జనసైనికులు పాల్గొన్నారు

## అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే సతీమణి మనాలి: వెండి గద బహూకరణ



మల్యాల, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయాన్ని రామగుండం ఎమ్మెల్యే సతీమణి  మనాలి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అర్చకులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 453 గ్రాముల వెండి గదను, దాదాపు రూ. 1,38,000 విలువైనదాన్ని అంజన్నకు భక్తి భావంతో బహూకరించారు. ఆలయ అర్చకులు ఆమెకు వేదోక్త ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, ముఖ్య అర్చకులు రాము, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ స్కూల్ గ్రూప్స్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ అవార్డు వేడుక

**ప్రతి చిన్నారి ప్రతిభకు గౌరవ వేదిక**

**ఘనంగా పిల్లల గ్రాడ్యుయేషన్ వేడుక**




జగిత్యాల,ఏప్రిల్24,(విజన్ ఆంధ్ర )

జగిత్యాల పట్టణం లోని సిద్ధార్థ గ్రూప్స్ వారి పాఠశాలలు లో చదివి మంచి మార్కులు సంపాదించిన వారికి 2026 ఏప్రిల్ 24 శుక్రవారం రోజున వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవలం అవార్డుల పంపిణీకి మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం, అభినందించడం, ప్రేరేపించడం లక్ష్యంగా నిర్వహించబడింది అని పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతోకళకళలాడిందిఈ సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులను ఒక్కొక్కరిని వేదికపైకి ఆహ్వానించి, ప్రిన్సిపల్,డైరెక్టర్లు వారి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అభినందనలు తెలుపుతూ వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేశారు . విద్యార్థులు గౌన్లు, టోపీలు ధరించి సర్టిఫికెట్లు స్వీకరించడం కార్యక్రమానికి మరింత ఆకర్షణను తెచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు మంచి విలువలు,నైతికతలను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. పిల్లల అభివృద్ధికి తోడ్పడిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ అంకితభావంతో విద్యార్థులను ఈ స్థాయికి తీసుకువచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతి విద్యార్థిని జాగ్రత్తగా పరిశీలించి, వారి ప్రతిభ, కృషి,ప్రగతిని ఆధారంగా తీసుకుని అవార్డులను అందచేశారు. ప్రతి చిన్నారి ప్రత్యేకమే అనే నమ్మకంతో ప్రతి విద్యార్థికి అవార్డు అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. విద్యార్థులను గా ఎలివేట్ గా అభివర్ణిస్తూ వారిలో ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో మెరుగైన స్థాయికి ఎదగగల సామర్థ్యం కలిగినవారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ అజిత రావు మాట్లాడుతూ ఈ ఎండ కాలంలో పిల్లలు బయట తిరగకుండా నీడ పట్టున వుంటూ సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు అలాగే పిల్లలలో మొబైల్ వాడకాన్ని తగ్గించి, స్థానికంగా లభించే ఆట వస్తువులతో ఆడించాలన్నారు. దీని ద్వారా పిల్లలలో విజ్ఞానం పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, రేడియేషన్ ప్రభావం తగ్గి మెదడు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డైరెక్టర్లు , ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారి సమక్షం లో ఈ వేడుకకు మరింత గౌరవాన్ని ప్రత్యేకతను తీసుకువచ్చింది. తల్లిదండ్రుల చప్పట్లు, ప్రోత్సాహం మరియు హాజరు విద్యార్థుల్లోఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. కార్యక్రమం సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఫోటోలు తీసుకుని ఈ ఆనంద క్షణాలను స్మరణీయంగా నిలుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు మాట్లాడుతూ చిన్న విజయాలను గుర్తించి గౌరవించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ఈ అవార్డు వేడుక విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని నింపి,మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణనిచ్చింది అని అన్నారు

# నిర్దేశించిన ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోవాలి

**ఉపాధి హామీ పని ప్రదేశంలో**

**అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



కథలాపూర్ ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంపుపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మరిన్ని కూలీలను ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలని,ప్రతి గ్రామంలో పనుల అందుబాటును పెంచాలని ఆదేశించారు. పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. పనుల ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని అన్నారు. కూలీల హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మస్టర్ రోల్స్ లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల తీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధి హామీ పనులలో మహిళలను భాగస్వామ్యం చేయాలని,ప్రతి పనిని ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో నమోదు చేయాలని చెప్పారు. జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని,గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందని,పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేయాలని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి కాలం అయినందున ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని,  షేడ్ నెట్ లు తగిన నీడ, త్రాగు నీరు, ా=ా, ప్రథమ చికిత్స మరియు తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్ డి ఓ జీవాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎంపీడీఓ శంకర్, ఏపిఏ లు, ఈసీ లు, టీఏ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 24 ( విజన్ ఆంధ్ర ) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి, భీమారం, వెంకట్రావుపేట, వల్లంపల్లి, కాచారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేడిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మెన్ మాదం వినోద్ యాదవ్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు, ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మకాలు జరపాలని రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ మిట్టపల్లి రాజిరెడ్డి, డైరెక్టర్లు బలగం రాజేష్, సురకంటి రాజారెడ్డి, రమ, సర్పంచులు చెక్కపెల్లి స్వాతి, పుల్లూరి ఉమారణి, కానుగంటి శ్రీనివాస్, బొమ్మెన ప్రశాంత్, భూమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సీ.ఈ.వో లు కవిత, గోపి, బొందయ్య, సొసైటీ ఇంచార్జ్ మల్లేశం, మండల మైనార్టీ సెల్ అద్యక్షుడు ఎండి సయ్యద్, సంజీవ్, దేవయ్య, లాజర్, నర్సరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, నర్సయ్య, గంగారెడ్డి, స్వామిరెడ్డి, ముంజ కిషన్, శంకర్ గౌడ్, చెక్కపెల్లి శంకర్, రమేష్, ఎర్ర నర్సయ్య, కొత్తపల్లి అజయ్, కొత్తపల్లి కిరణ్, ఎండి అమిర్, రాజన్న, సల్మాన్, ఆయా గ్రామాల జి.పి.ఓ లు తదిరులు పాల్గొన్నారు